దిన పత్రిక తొలి సమయం

శనివారం , 27 - 12 -2025

## జై భారత్ ఆధ్వర్యంలో అసమానత వ్యతిరేక కార్యక్రమం



**తొలి సమయం, ఇల్లందు డిసెంబర్,26.**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో ఈరోజు జై భారత్ ఆధ్వర్యంలో.అసమానత వ్యతిరేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్ని మత గ్రంథాలలో ఉన్న అసమానతలను, వివక్షలను బలపరిచే అంశాలను దగ్ధం చేయడం జరిగింది. అనంతరం ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జైభారత్ బీసీ పోరాట వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే హెచ్ ఏ వెలిమిశెట్టి వీరన్న మాట్లాడుతూ, జైభారత్ ఉద్యమం ప్రతి ఏటా డిసెంబర్ 26న అంబేద్కర్ స్ఫూర్తితో అన్ని మత గ్రంథాల్లోని అసమానతలను దేశవ్యాప్తంగా దగ్ధం చేయడం జరుగుతుందని అన్నారు. మతం ,మణి మాణిక్యాల బురద అని.మత గ్రంథాలలో ఉన్న మణి మాణిక్యాలను తీసుకొని మత గ్రంథాలలో ఉన్న బురదను పారవేయాలని పిలుపునిచ్చారు.

## వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న కొత్వాల




**తొలి సమయం, పాల్వంచ, డిసెంబర్ 26 :**
రిటైర్డ్ ఉపాధ్యాయులు బండి జానకిరామ్ మనుమరాలు నాగ నిమిషా , మనుమడు దర్శిక (లింగం శ్రావణ్ కుమార్ , సౌమిక దంపతుల పుత్రిక, పుత్రుడు ) నూతన వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డి.సి.ఏం.ఎస్. మాజీ చైర్మన్ కొత్వాల చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిఈ. పాతూరి ప్రతాప్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, మహీపతి రామలింగం , కోండం వెంకన్న గౌడ్, సాదం రామకృష్ణారావు, పైడిపల్లి మహేష్, తాండ్ర రాంబాబు, సందు ప్రభాకర్, బండి నాగరాజు, యర్రంశెట్టి మధుసూధనరావు, తెలుగుదేశం నాయకులు నల్లమల్ల వేణు, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకలను పరామర్శించిన కొత్వాల



**తొలి సమయం పాల్వంచ, డిసెంబర్ 26 :**
పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు తండ్రి నూకల యజ్ఞ నారాయణ ఇటీవల మరణించారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధి కాంట్రాక్టర్ కాలనీలోని రంగారావు స్వగృహంలోని నారాయణ చిత్రపటానికి రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్. మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నివాళులర్పించి రంగారావు తోపాటు కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపంసానుభూతి తెలిపారు.

**లక్ష్మీదేవిపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కొట్టిని**



**పరామర్శించిన కొత్వా ల**
లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు తల్లి కొట్టి తారమ్మ ఇటీవల మృతి చెందారు. లక్ష్మీదేవిపల్లిలోని కొట్టి స్వగృహంలో తారమ్మ చిత్రపటానికి రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నివాళులర్పించారు. కొట్టి తోపాటు కుటుంబసభ్యులను పరామర్శించి, సంతాపం సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, నాయకులు సాదం రామ కృష్ణారావు, మహీపతి రామలింగం , పైడిపల్లి మహేష్ , యాసని వెంకటేశ్వర్లు , సందు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన అలుపెరగని పోరాటం చేసేది కమ్యూనిస్టులే : కరిష రత్నకుమారి



**తొలి సమయం, కొత్తగూడెం, డిసెంబర్ 26 :**
సీపీఐ వందేళ్ల చరిత్ర అంతా పేదలు, అణగారిన వర్గాల పక్షాన పోరాటాలేననీ ఆ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు కరిష రత్నకుమారి అన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రంలో సీపీఐ శతాబ్ది దినోత్సవాల సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో ఓల్డ్ డిపో నుండి పోస్ట్ ఆఫీస్ వరకు నిర్వహించిన మహా ప్రదర్శన ర్యాలీలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ తదితరులతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఓట్లు, సీట్ల కోసం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది సీపీఐ మాత్రమేనన్నారు. భారత స్వాతంత్ర్యోద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, వేలాది ఎకరాల భూమి పేదలకు భూమి పంచడంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందన్నారు. వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. నిరుపేదలకు ఇళ్లు, రేషనకార్డులు, పింఛన్లు దక్కే వరకు పేదల పక్షాన నిలబడి వీరోచిత పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర సీపీఐ దని అన్నారు. అనారోగ్య కారణాలతో బయటికి రాలేకపోతూ యూనియన్ కొమరయ్య హాయంలో 15 సంవత్సరాల వయసు నుండీ సిపిఐ పార్టీలో ఉంటూ ఎమ్మెల్యే సాంబశివరావు, జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా లతో పార్టీ పనుల్లో చురుగ్గా పాల్గొని, గత రెండు సంవత్సరాల నుండి అనారోగ్య కారణంతో నడవలేక ఇంటి దగ్గరే ఉంటున్నమెరుగు నరసయ్య ను పరామర్శించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ, ఆర్గనైజ్ సెక్రటరీ కరిష రత్నకుమారి, షాహిన్, ఎస్ విజయలక్ష్మి,ఎం విజయలక్ష్మి, పి ధనలక్ష్మి, బి భూలక్ష్మి, బానోత్ శాంతి, కైసర్, భాగ్య, కే భారతి, విజయలక్ష్మి, బి సత్తమ్మ, బి భారతి, ఎస్ అనూష, టీ నిర్మల, పి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



## చలి మంటల్లో 50% కాలిన ఎండి సజబి



**తొలి సమయం పెద్ద వంగర డిసెంబర్ 26**
పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామానికి చెందిన ఎండి స జాభీ ప్రమాదవశాత్తు చలిమంట కాగుతూ 50% పైగా కాలిన స జాబి వయసు 65 భర్త అల్లి సాబ్, ఈరోజు ఉదయం చలిమంట కోసం పక్కనే ఉన్న గడ్డి కొన్ని కర్రలు వేసి చలిమంట కాగుతుండగా ప్రమాదవశాత్తు అంటుకొని మంటలను 50% పైగా కాలిన తనని వరంగల్ ఎంజీఎం కు తరలించారు ఈమెకు ముగ్గురు కుమారులు ఒక కుమార్తె కలదు ప్రస్తుతం ఈమె వరంగల్ ఎంజీఎం లో చికిత్స పొందుతున్నది పరిస్థితి నిలకడగానే ఉన్నది.

# మరో వందేళ్లయినా ప్రజాక్షేత్రంలోనే

**దేశంలో శతవసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ**

**సమ సమాజం, సమానత్వమే ఏకైక ఏజెండా**

**జనవరి 18న ఖమ్మంలో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**

**జిల్లాలో ఘనంగా సిపిఐ శతవసంత వేడుక**

**కొత్తగూడెం కేంద్రంలో భారీ ర్యాలీ, జెండా ఆవిష్కరణలు**







**తొలి సమయం, కొత్తగూడెం, డిసెంబర్ 26:**
దేశంలో శత వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని, తొలినాళ్ల నుండి ఇప్పటి వరకు పేదలు, బడుగు, బలహీన వర్గాలు కోసం పోరాటాలు సాగించిందని, రానున్న మరో వందేళ్లు కూడా ఇదే స్ఫూర్తితో ప్రజా క్షేత్రంలో మనగలమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్కి సాబీర్ పాషా అన్నారు. సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి కావడంతో జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంకాల్లో ఎర్రజెండాలు ఎగురవేసి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్, పోస్టాఫీస్ సెంటర్లో సాబీర్ పాషా అరుణ పతాకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో వేలాది మందితో భారీ ర్యాలీ జరిగింది. ఓల్డ్ డిపో సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ సూపర్బజార్, బస్టాండ్ మీదుగా పోస్టాఫీన్ సెంటరు చేరుకుంది. ఆ సెంటర్లో ఉన్న డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం హామీల వర్కర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎర్రజెండాను ఎగురవేశారు.
అనంతరం పాషా మాట్లాడుతూ 1925లో కాన్పూరులో ఆవిర్భవించిన సిపిఐ నేటితో శంత వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. భారతజాతీయ స్వతంత్రోధ్యమంలో సైతం తనదైన పాత్రపోషించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిందని, భరతమాతను బానిస సంకెళ్ల నుండి విముక్తి చేసేందుకు సిపిఐకి చెందిన ఎందరో యువ కిషోరాలు రక్తతర్పణం చేశారని, చెల్లా చెదురుగా ఉన్న ఆస్థానాలను భారతదేశంలో విలీనం చేసేందుకు అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. పెత్తందారీ, జమిందారీ విధానాలను రూపు మాపేందుకు కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలు అజరామరమని అన్నారు. నాటి నుండి నేటి వరకు పేదలు, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఎర్రజెండా నిలుస్తోందని, పీడత ప్రజల విముక్తి కోసం పుట్టుకొచ్చున్న సిపిఐ వారి పక్షాన నిరంతరం పోరాడుతోందని, లక్షలాది ఎకరాల భూములను పేదలకు వంచిందని తెలిపారు. అంతరాలు లేని సమాజమే సిపిఐ ధ్యేయమని, సంపదన కొందరి చేతుల్లో నిక్షిప్తమై ఉండటం కాదని, ఆ నంద అందరికీ సమానంగా పంచబడాలనేదే సిపిఐ ఏకైక లక్ష్యమని, సమానత్వం, సమ సమాజ స్థావనకు ఎంతటి త్యాగాలకైనా వెనకడుగు వేసేది లేదన్నారు. దేశంలో మతం పోకడలకు అడ్డుకట్ట వేసేందుకు సిపిఐ ముందుకు సాగుతుందని, మతం, కులం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ధిపొందేందుకు చూస్తున్న ఛాందన వాదులకు త్వరలోనే బుద్ధి చెబుతామన్నారు. పాలకులు ప్రజలకిచ్చిన హామీలను నిలుపుకోవాలని, లేదంటే ప్రజాగ్రహానికి గురుకాక తప్పదన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ఒంటరి పోరాటం చేసి విజయతీరాలకు చేరిందని, సిపిఐని నిలువరించాలని ప్రయత్నించిన వారికి నిరాశే మిగిలిందని చెప్పారు. ఎర్రజెండా వనై పోయిందని కారుకూతలు కూసే వారికి గ్రామపంచాయితీ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టని, సిపిఐని లేకుండా చేద్దామని చూసిన అనేక పార్టీలు కాల గర్భంలో కలిసిపోయాయని గుర్తుచేశారు. అధికారం, పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని, ప్రజలను నమ్మించి మోసంచేసే పాలకులను నిలదీస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతటి ఉద్యమానికైనా, త్యాగానికైనా వెనుకాడబోమని చెప్పారు. జనవరి 18న ఖమ్మం కేంద్రంగా జరిగే సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభ 5 లక్షల మందితో జరగనుందని, ఆ సభకు ప్రపంచ దేశాల నుండి అనేక మంది తరలివస్తున్నట్లు చెప్పారు. సభకు జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజలను తరలించేందుకు నాయకులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళీ, జి వీరస్వామి, కందుల భాస్కర్, ఫయూమ్, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, ధీటి లక్ష్మీపతి, గెద్దాడ నగేష్, మునిగడప వెంకన్న, నెరేళ్ల రమేష్, మ్యూనిగడప పద్మ, పోలమూరి శ్రీను, రత్నకుమారి, మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, నూతన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.